సంపుటి: 1 | సంచిక: 175 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 24 జనవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# రోడ్లను వెంటనే బాగుచేయండి

**రోడ్లు వేస్తున్నా విమర్శలు ఏంటి.. రహదారులపై సమీక్షలో సీఎం జగన్**



అమరావతి,జనవరి23 (యదార్థవాది) :రాష్ట్రంలోని రోడ్లన్నీ పూర్తిగా బాగు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. కొత్తగా వేస్తున్న రోడ్లను నాణ్యతతో వేయాలని ఆయన సూచించారు. ఏడేళ్ల పాటు రోడ్లు పాడవ్వకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను కూడా పూర్తిచేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖపై సీఎం జగన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఉన్న రోడ్లను పూర్తిగా బాగు చేయడంతోపాటు.. కొత్తగా వేస్తున్న రోడ్లను నాణ్యతతో వేయాలని ఆదేశించారు. రోడ్డు వేశాక కనీసం ఏడేళ్లపాటు పాడవ్వకుండా చూడాలని చెప్పారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ప్రధానమైన రోడ్లన్నింటినీ పూర్తిచేయాలని చెప్పారు. వచ్చే జూన్, జులై లోపు నిర్దేశిరచుకున్న మేరకు రోడ్లు వేయాలని స్పష్టం చేశారు. ఇంత ఖర్చుచేసి రోడ్లు బాగుచేస్తున్నా కొందరు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల కడుపు మంటకు మందులేదని అందుకే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. ఆయా ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లలో వివరాలు ఉంచాలని చెప్పారు.



**మోడీజీ.. పాక్‌పై సర్జికల్ దాడులు..**

# ఆధారాలేవీ!

## పార్లమెంట్‌కు ఎందుకు సమర్పించట్లేదు: రాహుల్ గాంధీ

- దిగ్విజయ్ కామెంట్స్‌పై స్పందించండి
- దాడుల్లో ఉగ్రవాదులను చంపేశారన్నది అబద్ధం
- అధికారంలోకి వచ్చిన వెంటనే కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరిస్తాం
- జమ్మూలో భారత్ జోడో యాత్రలో రాహుల్

జమ్మూ,జనవరి 23 (యదార్థవాది) భారత్ జోడో వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ దుమారం రేపారు. కాశ్మీర్‌లో రాహుల్ యాత్ర సాగుతుండగా డిగ్గీరాజా సంచలన కామెంట్స్ చేశారు. అసలు సర్జికల్ దాడులే జరగలేదని, సర్జికల్ దాడులకు ఆధారాలు లేవన్నారు. నియంత్రణను రేఖను దాటి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత బలగాలు జరిపిన సర్జికల్ దాడుల్లో ఉగ్రవాదులను చంపేశామని అబద్ధాలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారని దిగ్విజయ్ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. 2016, 2019లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై జరిగిన సర్జికల్ దాడులకు సంబంధించి మోదీ సర్కారు పార్లమెంట్‌కు ఆధారాలు సమర్పించలేదని దిగ్విజయ్ చెప్పారు. భారత్ జోడో యాత్రలో భాగంగా జమ్మూలో జరిగిన బహిరంగసభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలంతా ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని దిగ్విజయ్ కోరారు. దిగ్విజయ్ గతంలో ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెంట దిగ్విజయ్ భారత్ జోడో

మిగతా 2లో..



# కాంగ్రెస్ కు పొత్తుల అవసరం లేదు

**రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే**

హైదరాబాద్,జనవరి23 (యదార్థవాది) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఎవరితో పొత్తు తమకు అవసరం లేదని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పొత్తుపై ఎక్కడా కూడా చర్చ జరగలేదని ఆయన అన్నారు. వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే బీఆర్ఎస్ కొత్త నాటకం

మిగతా 2లో..



2లో..

## అమెరికాలో తెలంగాణ విద్యార్థిపై కాల్పులు

**చికాగో మెడికల్ యూనివర్సిటీలో చికిత్స**

**జీవో 317ను రద్దు చేయకుంటే..**

# ఉపాధ్యాయుల ఆత్మహత్యలు తప్పవు?

హైదరాబాద్,జనవరి23 (యదార్థవాది) ప్రభుత్వం జీవో నంబర్ 317 ను వెంటనే సవరించాలని బీజేపీ చీఫ్ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ జీవో కారణంగా టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ జీవో ఎందరో టీచర్ల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందన్న ఆయన 34 మంది ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. టీచర్ల విజ్ఞప్తులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో 317కు వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమానికి సిద్ధమవుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో టీచర్లు పరాయి బతుకు బతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జీవో 317తో ఉపాధ్యాయుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రౌడీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ హాయాంలో ఐఏఎస్ అధికారికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉద్యోగులు 42రోజుల పాటు

మిగతా 2లో..

**టీచర్ల పట్ల ప్రభుత్వం దమననీతిని వీడాలి: బండి సంజయ్**

**బీజేపీ ప్రగతిభవన్ ముట్టడికి యత్నం..**

**అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**



# కొండగట్టుకు నేడు పవన్

**'వారాహి'కి ప్రత్యేక పూజలు చేయనున్న పవన్ కళ్యాణ్**



2లో..




# ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో తెలంగాణకు సెకండ్ ర్యాంక్

- పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి
- వేగంగా తెలంగాణ అభివృద్ధి
- ఏమియేషన్ రంగంలోనూ వేగంగా అభివృద్ధి
- అమెజాన్ ఎయిర్ కార్గో విమానం ప్రారంభించిన కెటిఆర్

2లో..

# నడి రోడ్లపై ప్రతీకార హత్యలు





- మహానగరంలో కత్తుల కోలాటం
- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న నగర జనాలు
- కత్తితో వ్యక్తిని బెదిరించి నగ్నంగా డాన్స్ చేయించిన రౌడీషీటర్
- పక్కా ప్రణాళికతోనే దాడులకు తెగబడుతున్న దుండగులు

హైదరాబాద్,జనవరి 23 (యదార్థ వాది) : హైదరాబాద్ మహా నగరంలో పట్టపగలు నడి రోడ్లపై వరుసగా జరుగుతున్న హత్యలతో నగరవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పాత కక్షలు, అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారం, ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాల నేపథ్యంలో ప్రత్యర్థులు కత్తులు, తల్వార్లతో హత్యలకు తెగబడుతున్నారు. హత్యలు జరుగుతున్నప్పుడు అడ్డుకోవాల్సిన జనాలు ఆ హత్యలను తమ సెల్ ఫోన్లలో చిత్రీకరిస్తూ చోద్యం

మిగతా 2లో..

# శ్రీవాణి నిధులతో 2068 ఆలయాల నిర్మాణం

- ఇప్పటివరకు అందిన విరాళాలు రూ.650 కోట్లు
- నిధులు దుర్వినియోగమయ్యే అవకాశమే లేదు
- సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాన్ని నమ్మకండి
- టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి



2లో..

## కాంగ్రెస్ కు పొత్తుల అవసరం లేదు : ఠాక్రే

మొదటిపేజీ తరువాయి...
ఆడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో వైఫల్యం చెందితేనే పక్క రాష్ట్రాల్లో పోటీ చేయాలనే ఆలోచనలు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బీఆర్ఎస్ నెరవేర్చలేదని మాణిక్ రావ్ ఠాక్రే చెప్పారు. అబద్ధపు వాగ్దానాలను ఎండగట్టేందుకు ప్రజలకు కాంగ్రెస్ మద్దతుగా ఉంటుందని తెలిపారు. హాత్ సే హాత్ జోడో యాత్రను పెద్దఎత్తున విజయవంతం చేయాలని నాయకులను, ప్రజలను మాణిక్ రావ్ ఠాక్రే కోరారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ఫిబ్రవరి 6న ప్రారంభించనున్నారు. భద్రాచలంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధిష్టానం నిర్ణయించింది.

## అమెరికాలో తెలంగాణ విద్యార్థిపై కాల్పులు

**హైదరాబాద్ జనవరి 23 (యదార్థవాది)** అమెరికా చికాగోలో ఉన్నత విద్యను చదువుతున్న సంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థి కొప్పాల సాయిచరణ్ పై దుండగులు కాల్పులు జరిపారు. దీంతో సాయి శరీరంలోకి బుల్లెట్లు దూసుకెళ్లాయి. ప్రస్తుతం అతనికి చికాగో యూనివర్సిటీ మెడికల్ సెంటర్ లో చికిత్స అందిస్తున్నారు. సాయి తల్లిదండ్రులు బీహెచ్ఈఎల్ ఎల్ఐజి కాలనీలో నివసిస్తున్నారు. కాల్పులు జరిగిన విషయాన్ని సాయి తల్లిదండ్రులకు అతని స్నేహితలు సమాచారం అందించారు. ఉన్నత విద్య కోసం సాయి చరణ్ ఈ నెల11వ తేదీన చికాగోకు వెళ్లాడు. అక్కడ గవర్నర్ స్టేట్ యూనివర్సిటీలో చదువుకుంటున్నాడు. అయితే అక్కడ ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ అతనిపై దుండగులు కాల్పులు జరిపారు.

### ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో
## తెలంగాణకు సెకండ్ ర్యాంక్

**హైదరాబాద్,జనవరి23 (యదార్థవాది)** తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో తెలంగాణ రెండో స్థానంలో ఉన్నదని చెప్పారు. గత ఏడేండ్లుగా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమెజాన్ ఎయిర్‌కార్గో విమానమైన ప్రైమ్ ఎయిర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెజాన్ బృందాన్ని అభినందించారు. అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లోనే ఉందని చెప్పారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా రూ.36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నదని చెప్పారు. ఏవియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడిరచారు. హైదరాబాద్ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్ అని చెప్పారు. హైదరాబాద్ గ్రీన్‌సిటీ అవార్డును సొంతం చేసుకున్నదని తెలిపారు.హైదరాబాద్ గ్రీన్ సిటీ అవార్డును సొంతం చేసుకుందని మంత్రి పేర్కొన్నారు. ఇండియన్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో తెలంగాణకు సెకండ్ ర్యాంక్ వచ్చిందని వివరించారు. ఐటి సెక్టార్ లో తెలంగాణ అతివేగంగా అభివృద్ధి చెందుతుందని, ఏవియేషన్ రంగంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుంతని మంత్రి అన్నారు. అమెజాన్ ఎయిర్ కార్గో ప్రారంభించడం ఏవియేషన్ రంగంలో మరో అద్భుతమని, అమెజాన్ ఎయిర్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి కెటిఆర్ ఆకాంక్షించారు.

### కలెక్టర్ కార్యాలయంలో
## కంటి వెలుగు శిబిరం



**కామారెడ్డి జనవరి 23 (యదార్థవాది)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కంటి సమస్యలు ఉన్న అధికారులు ఉద్యోగస్తులు ఈ శిబిరం ద్వారా కంటి అద్దాలు, మందులు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. రెండు రోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నేత్ర వైద్యులు, సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడకు చేరకున్న చేగువేరా కుమార్తె

**గన్నవరం విమానాశ్రయంలో స్వాగతించిన సిపిఎం నేతలు**

**విజయవాడ,జనవరి23 (యదార్థవాది)** మార్క్సిస్ట్ విప్లవ శిఖరం చేగువేరా కుమార్తె అలైద గువేరా, ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరాలు సోమవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, ఆహ్వాన సంఘం కన్వీనర్లు బుడ్డిగ జమిందార్, సుంకర రాజేంద్రప్రసాద్, తదితరులు కలిసి నేతలకు ఘన స్వాగతం పలికారు. విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించనున్న ' క్యూబా సంఘీభావ సభ ' కు అలైద గువేరా, ఎస్తిఫినా గువేరాలు హాజరుకానున్నారు.



ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి పూజలు చేయనున్నారు. అనంతరం తెలంగాణ నేతలతో సమర సన్నాహాలపై చర్చించనున్నారు. తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైన నేపథ్యంలో ఈ సారి అభ్యర్థుల్ని బరిలోకి దించే దిశగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ అడుగులు

పార్టీ ముఖ్య నేతల సమావేశంలో పవన్ పాల్గొంటారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అనుసరించే వ్యూహం చేపట్ట బోయే కార్యక్రమాలపై పవన్ కళ్యాణ్ చర్చించి దిశానిర్దేశర చేస్తారు. నంతరం కొడిమ్యాల మండలం నాచుపల్లిలో ముఖ్యనేతలతో భేటీ అవుతారు.

జనసేన వర్గాలు వెల్లడిరచాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాత్ర అనంతరం పవన్ కల్యాణ్ తిరిగి సాయంత్రం 5:30 గంటలకు హైదరాబాద్ కి తిరుగు ప్రయాణం అవుతారు. పవన్ రాకతో జిల్లాలో పోలీసులు అప్రమత్తం అయ్యారు.

పేరుతో చేపట్టిన యాత్రతో అధికార వైసిపిలో భయంకనిపిస్తోందని అన్నారు. టిడిపి నేతలు ప్రజల్లోకి వెళితేనే వైసిపి వణికిపోతోందని అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర కోసం 20 రోజుల క్రితం అనుమతి అడిగితే ఇంకా ఇవ్వలేదని, రాష్ట్ర డీజీపీ తీరు ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. లోకేష్ ఎవరిని కలిసేది, ఎక్కడ బస చేసేది చెప్పాలా?... దీని వెనుక కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. వైసీపీకి వంత పాడుతున్న పోలీసు అధికారులకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని నక్కా ఆనంద్ బాబు హెచ్చరించారు. ప్రజాస్వామ్యయుతంగా పోలీసులు పని చేయాలని సూచించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో రాష్ట్రంలో యువతను సీఎం జగన్ మోసం చేశారని ఆరోపించారు. యువతను మత్తులో ముంచి ప్రశ్నించకుండా చేస్తున్నారని, ప్రజలు తిరుగుబాటు చేసే సమయం వచ్చిందన్నారు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లకుండా చేసేందుకు జీవో 1 తెచ్చారన్నారు. కందుకూరు, గుంటూరు తొక్కిసలాటకు ప్రభుత్వమే కారణమని, ఆ సాకుతో టీడీపీ కార్యక్రమాలు అడ్డుకోవాలని చూస్తున్నారని నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యానించారు.

# నడి రోడ్లపై ప్రతికార హత్యలు

మొదటిపేజీ తరువాయి..
చూస్తున్నారు. ఇలాంటి విషయంలో కలుగజేసుకుంటే పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగడం, కోర్టులకు హాజరు కావాల్సి వస్తుందని చాలామంది భయపడుతున్నారు. అదేవిధంగా హత్యలు జరిగినప్పుడు నిందితులను అరెస్టు చేస్తున్న పోలీసులు ఆ తర్వాత వారి కదలికలపై నిఘా పెట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో బెయిల్ పై జైలు నుంచి విడుదలవుతున్న నిందితులు కాపు కాసి తమ ప్రత్యర్థులను మట్టు పెడుతున్నారు. చాటుమాటుగా కాకుండా ఏమాత్రం భయం లేకుండా నిందితులు ప్రత్యర్థులను నడిరోడ్లపై విచక్షణారహితంగా కత్తులు, తల్వార్లతో నరికి చంపుతున్నారు. నగరంలో వరుస హత్యల పరంపర కొనసాగుతున్న పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా చట్టం, శిక్షలు అంటే భయం లేకుండా పట్టపగలు నడిరోడ్లపై తెగ నరికి హత్య చేస్తున్న నేరగాళ్ళ పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లనే తిరిగి వారు నేరాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత వారం రోజుల క్రితం నగరంలోని గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న పగతో బావ ను సొంత బావమరుదులే నడి రోడ్డుపై కత్తులతో నరికి చంపారు. ఈ ఘటన మరువక ముందే ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని జియాగూడలో నడి రోడ్డుపై ప్రత్యర్థులు అంబర్ పేట ఛే నెంబర్ ప్రాంతానికి చెందిన సాయినాథ్ ను కత్తులు, తల్వార్లతో నరికి దారుణంగా హత్య చేశారు. ఈ దారుణ ఘటనను కూడా రోడ్డుపై వెళ్లేవారు తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడంతో నగర వాసులు గజగజ వణికిపోయారు. అదే రోజు సాయంత్రం నగరంలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత కాలనీకి చెందిన లోకా వెంకటరమణమూర్తి ఆయన ఇంట్లోనే దారుణ హత్యకు గురయ్యారు. ఒకే రోజు మహా నగరంలో రెండు హత్యలు జరగడం సంచలనం సృష్టించింది. తాజాగా పాతబస్తీ చంద్రాయన్ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రౌడీ షీటర్ వ్యక్తిని కత్తితో బెదిరించి నగ్నంగా నృత్యం చేయించిన వీడియో నెట్టింట వైరల్ అయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం నడిరోడ్లపై హత్యలు చేస్తున్నా నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించి నేరాల శాతాన్ని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల ఆత్మహత్యలు తప్పవు?

మొదటిపేజీ తరువాయి..
సకలజనుల సమ్మె చేయకుంటే తాను సీఎం అయ్యేవాడిని కాదని కేసీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులు సకజనుల సమ్మెతో తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించాలరని అన్నారు. కానీ ఇప్పుడు వారు పరాయి పాలనలో బతుకుతున్నారని అన్నారు. కేసీఆర్‌ను ప్రగతి భవన్ నుంచి బయటకు గుంజుకొచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. టీచర్ల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. పోలీసులు సీఎం కేసీఆర్ బాధితులమేనని గుర్తుంచుకోవాలన్నారు. సాటి ఉద్యోగుల పట్ల పోలీసుల తీరు బాధాకరమని జీవో 317పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో చర్చిస్తామని బండి సంజయ్ వెల్లడిరచారు. బదిలీలు, ప్రమోషన్ల పేరుతో ప్రభుత్వం కొత్త డ్రామా షురూ చేసిందని బండి సంజయ్ విమర్శించారు. టీచర్ల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నాయని, ట్రాన్స్ ఫర్ల కోసం బీఆర్ఎస్ నేతలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. పైసలివ్వలేదని 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు ఆపారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తారీఖున ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని బండి నిలదీశారు. ఐదేండ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. టీచర్లకు నాలుగు డీఏలు బకాయి ఉన్నారని, ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించుకోవడం ఖాయమని అన్నారు. రాష్ట్ర ఇదిలావుంటే స్పౌజ్ టీచర్లకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ బీజేవైఎం నేతలు, కార్యకర్తలు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. 317 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రగతి భవన్ వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పీఎస్ కు తరలించారు. అనంతరం గోషా మహల్ కు తరలించారు. బీజేపీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రగతి భవన్‌కు కిలో మీటర్ దూరం వరకు పోలీసులను మోహరించారు. 13 జిల్లాల్లో స్పౌజ్ టీచర్ల బదిలీలను బ్లాక్ చేయడంపై టీచర్లు ఆందోళనకు దిగారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీలకు ముందే తమను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. భార్యాభర్తలు వేర్వేరు జిల్లాల్లో పని చేయడం వల్ల తమతో పాటు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని అంటున్నారు. అయితే మూడునాలుగు రోజులుగా టీచర్లు ఆందోళన కొనసాగిస్తున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని బీజేపీ మండిపడుతోంది. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చింది.

# ..సర్జికల్ దాడులు.. ఆధారాలేవీ!

మొదటిపెజీ తరువాయి..
యాత్రలో పాల్గొంటున్నారు. జమ్మూలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాల్సిందే నన్నారు. జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసింది. 2016, సెప్టెంబర్ 29న పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై నియంత్రణ రేఖను దాటి సర్జికల్ దాడులు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దాడుల్లో పాకిస్థాన్ వైపు పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయని నాటి మోదీ ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 18న జమ్మూ కశ్మీర్‌లోని యూరీలో సైనిక స్థావరంపై పాక్ ప్రేరిత నలుగురు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారు. ఈ ఉగ్ర దాడిలో 19 మంది భారత సైనికులు చనిపోయారు. ప్రతిగా పది రోజుల్లోనే భారత సైన్యం సర్జికల్ దాడులు నిర్వహించినట్లు భారత సైన్యానికి చెందిన డైరక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రణ్‌బీర్ సింగ్ నాడు వెల్లడించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక కాన్వాయ్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారు. నాటి ఘటనలో 46 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది చనిపోయారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఫిబ్రవరి 26న భారత యుద్ధ విమానాలు నియంత్రణ రేఖను దాటి పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని బాలకోట్ సమీపంలో ఉగ్రవాదుల శిబిరాలపై బాంబుల వర్షం కురిపించాయి. మరుసటి రోజు తమ దేశానికి చెందిన ఎఫ్ 16ను కూల్చిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫైటర్ పైలట్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్థాన్ బందీగా చేసుకుంది. ఆ తర్వాత మోదీ సర్కారు వ్యూహంతో పాక్ దారిలోకి వచ్చి మార్చ్ ఒకటిన అభినందన్‌ను విడుదల చేసింది.

# నిర్మాణ పనుల్లో నాణ్యాత పాటించాలి

**కార్పొరేటర్ సింధు రెడ్డి**

**రామచంద్రపురం జనవరి 23 (యదార్థవాది)** నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని భారతి నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.భారతీనగర్ డివిజన్ లో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ రైతు బజార్ రెండో విడత నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి.రైతు బజార్ లో ఫ్లోరింగ్,టాయిలెట్స్,వాటర్ ట్యాంక్,పాత దుకాణాల మమ్మతుల పనులకు సుమారు 1.82 కోట్ల నిధులతో పనులు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఇందుకు మొదట 2.98 కోట్లు కేటాయించినా ఆధునిక హంగులు ఏర్పాటు చేయడం కోసం మరిన్ని నిధులు 1.82 కోట్లు మంజూరు చేయడం జరిగింది.అన్ని హంగులతో నిర్మిస్తున్న నూతన రైతు బజార్ మరి కొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి



రానున్నది అని కార్పొరేటర్ తెలిపారు.వారితో ఇంజనీరింగ్ ఏ.ఈ చంద్రశేఖర్, సర్కిల్ ప్రెసిడెంట్ నరసింహ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్ యాదవ్,డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ అజీముద్దిన్,వార్డ్ మెంబర్ తిలావత్, మైనారిటీ నాయకులు గౌస్,కుతుబుద్దీన్,జాకీర్,అద్నాన్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు నాణ్యమైన వైద్యం
## ప్రభుత్వ లక్ష్యం

**పట్టణ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**
**కలెక్టర్ గిరీష వెల్లడి**

**రాయచోటి, జనవరి23 (యదార్థవాది)** పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ గిరీష తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారమన్నారు. వైద్య రంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలును నిర్మించడం జరుగుతోందన్నారు. సోమవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని యూసుఫ్ షా ఖాద్రీ (బండ్లపెంట)దర్గా, కొత్తపేట రామాపురం, తిరుపతి నాయుడు కాలనీలో డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ పది నిమిషాలు నడవగానే వైద్యశాల వచ్చేలా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను ఆదేశించారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సదుపాయాలతో పాటు వైద్యాధికారులు, సిబ్బంది తగినంత స్థాయిలో ఉన్నారన్నారు. రాయచోటి పట్టణంలో 4 డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ క్లినిక్‌లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. పేదవానికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేస్తామన్నారు. పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలు మార్చి కల్లా పూర్తవుతాయన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. కళ్ళ ముందర అభివృద్ధి పనులు సాకారం అవుచుండడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కొత్తపల్లె వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మున్సిపాలిటీ పరిధిలోని తిరుపతి నాయుడు కాలనీలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్తపేట రామాపురంలో రూ.1.65 లక్షల నిధులుతో నిర్మితమవుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వార్డు కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవాణి నిధులతో 2068 ఆలయాల నిర్మాణం

**తిరుమల జనవరి 2 (యదార్థవాది)** శ్రీవారి వైభవాన్ని నలు దిశలా వ్యాప్తి చేయడంలో భాగంగా శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలతోపాటు తెలంగాణ, పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలతో కలిపి మొత్తం 2,068 ఆలయాల నిర్మాణం జరుగుతోందని, ఈ పనులు వివిధ దశల్లో ఉన్నాయని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హిందూ ధర్మప్రచారంలో భాగంగా శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు శ్రీవాణి ను 2019లో ఏర్పాటుచేసినట్టు చెప్పారు. లక్ష రూపాయల లోపు విరాళం అందించే దాతలకు కూడా ప్రయోజనాలు వర్తింపచేయాలనే ఉద్దేశంతో శ్రీవాణి ట్రస్టుకు రూ.10 వేలు విరాళం అందించే దాతలకు ఒక బ్రేక్ దర్శన టికెట్ జారీ చేస్తున్నామని వివరించారు. ఈ ట్రస్టు నిధులతో పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణం, ఆలయాల ధూపదీప నైవేద్యాలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. శ్రీవాణి ట్రస్టుకు ఇప్పటివరకు దాతల నుండి రూ.650 కోట్ల విరాళాలు సమకూరాయని తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో 2019వ సంవత్సరానికి ముందు 502 ఆలయాలు నిర్మించినట్టు వెల్లడించారు. అనంతరం ఈ ఫౌండేషన్ సహకారంతో 320 ఆలయాల నిర్మాణానికి రూ.32 కోట్ల శ్రీవాణి నిధులు మంజూరుచేశామని, వీటిలో 110 ఆలయాలు ఒకనెలలో, 210 ఆలయాలు 6 నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. రాష్ట్ర దేవాదాయ శాఖ సౌజన్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో 932 ఆలయాల నిర్మాణానికి సుమారు రూ.100 కోట్లు కేటాయించామని, దశలవారీగా ఇప్పటివరకు రూ.25 కోట్లు మంజూరుచేశామని వివరించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 150 పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇందుకోసం రూ.130 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.71 కోట్లు విడుదల చేశామని తెలియజేశారు. ఈ విధంగా 1402 ఆలయాల నిర్మాణం ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. మరో 667 ఆలయాల నిర్మాణానికి వినతులు పరిశీలనలో ఉన్నాయని, త్వరలోనే వీటిని ఖరారు చేసి నిర్మాణాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా ఆలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో రూ.5 వేలు జమ చేస్తామని, ఇందుకోసం రూ.12.50 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించిన ఆలయాల నిర్వహణకు గాను ప్రతినెలా రూ.2 వేలు ఆలయ కమిటీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్టు వివరించారు. ఆలయాల నిర్మాణం జరుగుతున్నపుడు, పూర్తయిన తరువాత ఆలయ నిర్వహణను టిటిడి బృందం తరచూ తనిఖీ చేస్తుందని తెలిపారు. కాగా, శ్రీవాణి ట్రస్టుకు సంబంధించి 50 శాతం నిధులను టిటిడి జనరల్ అకౌంట్‌కు బదిలీ చేస్తున్నారని, ఆదాయం కోసమే శ్రీవాణి దర్శన టికెట్లు ఇస్తున్నారని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. శ్రీవాణి ట్రస్టుకు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంటు ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయని చెప్పారు. టిటిడి నుండి సొమ్ము ప్రభుత్వానికి అందే ప్రసక్తే లేదన్నారు. మరింత ఎక్కువమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు ఇచ్చే బ్రేక్ దర్శన టికెట్లను 1000కి తగ్గించడం జరిగిందన్నారు. ఇందులో 750 టికెట్లు ఆన్‌లైన్‌లో, 250 టికెట్లు ఆఫ్‌లైన్‌లో రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రారంభించిన మంత్రి



**ఖమ్మం, జనవరి 23 (యదార్థవాది)** దృష్టి లోపాలను దూరం చేసి,అంధ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన'కంటి వెలుగు' కార్యక్రమం మానవత్వం ఇమిడి ఉన్న గొప్ప కార్యక్రమమని మంత్రి పువ్వాడ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాత మున్సిపల్ కార్యాలయం భవనం నందు ఏర్పాటు చేసి ప్రారంభించారు.అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దావాఖనను ప్రారంభించారు.అనంతరం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ,కంటి వెలుగు కార్యక్రమం మానవతా దృక్పథంతో రూపొందించిన కార్యక్రమం అని,ప్రపంచంలోనే మరెక్కడా లేనివిధంగా,గిన్నిస్ రికార్డును నమోదు చేసే తరహాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ఆలోచనాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు.ప్రస్తుత సమాజంలో సామాజిక రుగ్మతగా మారిన కంటి సమస్యను పారద్రోలాలనే కృత నిశ్చయంతో 2018 లోనే కంటి వెలుగుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి గుర్తు చేశారు.తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 50 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహిస్తే,మూడొంతుల మంది కంటి జబ్బులతో బాధ పడుతున్నారని నిర్ధారణ అయ్యిందని,యాభై లక్షల మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందని వివరించారు.ప్రస్తుతం రెండవ విడతలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేసేలా విస్తృత చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లాలో 12 లక్షల పైచిలుకు మందికి స్క్రీనింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని,వంద రోజుల పాటు ఈ శిబిరాలు అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో కొనసాగుతాయని తెలిపారు.కంటి వెలుగు శిబిరాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన సేవలందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. శారీరక అవయవాలన్నింటిలో అతి ప్రధానమైన కంటి చూపును కోల్పోతే ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాల్లో నేత్ర పరీక్షలు నిర్వహించుకునేలా చొరవ చూపాలన్నారు.అన్ని వర్గాల వారు భాగస్వాములై కంటి వెలుగును విజయవంతం చేసిప్రజలజీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మేయర్ పునుకొల్లు నీరజ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి,డీ ఎం అండ్ హెచ్ ఓ మాలతి,సుడా చైర్మన్ విజయ్, ఎంపీపీ మాలోత్ గౌరి సర్పంచ్ మీరా సాహెబ్ డాక్టర్ నిలోహన తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది

### డా.సత్యం శ్రీరంగం



**బాలానగర్, జనవరి 23 (యదార్థవాది)** తెలంగాణ మహిళ కాంగ్రెస్ మేడ్చెల్ జిల్లా అధ్యక్షురాలిగా నియమించినందుకు రాజానోల లక్ష్మిని శాలువతో సత్కరించి అభినందించిన టీపీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ సమాన గౌరవాలిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు మంత్రి మండలిలో మహిళలకి ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించింది కాంగ్రెస్ పార్టియేనేని గుర్తుచేశారు. మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని, మహిళలు రాజకీయాల్లో రాణించటానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కృషి చేసింది.పెద్ద ఎత్తున మహిళలకి సహాయ సహకారాలు అందిస్తామని సత్యం శ్రీరంగం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి జ్యోతి, రజిత సంధ్య అరుణ యాదవ్ జోజోమ్మ, లక్ష్మి దేవి, కృష్ణ రాజపుత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



**బోయినపల్లి, జనవరి 23 (యదార్థవాది)** కంటి వెలుగు కార్యక్రమం హరిజన బస్తీ కమిటీ హాల్ యందు నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభించారు. డాక్టర్ మీనా ఆధ్వర్యంలో ఎస్సీ బస్తీ కమిటీ హాల్ యందు కంటి పరీక్షలు చేయబడుచున్నవి. డాక్టర్ మీనా మాట్లాడుతూ ఈకమిటీ హాల్ యందు నెలరోజుల వరకు పరీక్షలు చేయబడును. శని,ఆదివారం సెలవు.ఈ కమిటీ హాల్ క్యాంప్ కార్యాలయం పెట్టినందుకు బస్తీ వాసులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం నర్సింగ్ రావ్, బుర్రి యాదగిరి, ఉదయ్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 23 (యదార్థవాది)** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు తట్టి అన్నారంలో సోమవారం వార్డు కౌన్సిలర్ మద్ది శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డితో కలిసి పనులకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ అశోక్ కుమార్, కాలనీ వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఆవుల



**బాలానగర్, జనవరి 23 (యదార్థవాది)** బాలానగర్ డివిజన్ పరిధిలోని దాసరి బస్తీలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి,స్థానికులతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల మాట్లాడుతూ డివిజన్ పరిధి దాసరి బస్తీలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఏ.ఈ కవిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తోపాటు నాయకులు, స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పార్కు సుందరీకరణ పనులు ప్రారంభం



**బాగ్ అంబర్ పేట్, జనవరి 23 (యదార్థవాది)** బాగ్ అంబర్ పేట డివిజన్ సోమసుందర్ నగర్ లోని ఎల్లిపెద్ది సీతామహాలక్ష్మీ పార్కులో 55లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సుందరీకరణ, పలు అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లిపెద్ది సీతామహాలక్ష్మీ పార్కులో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువు లోగా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ అధికారులు కాలనీ వాసులు రాజేశ్వరి, నాగమణి, సత్య అన్నపూర్ణ, వనిత సునంద, భార్గవి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి అమ్మవారి.. ఆత్మార్పణ దినోత్సవం



**నర్సింహులపేట, జనవరి 23 (యదార్థవాది)** ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం, కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారని ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న ఆర్యవైశ్యుల నిత్య అన్నదాన సత్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను సోమవారం ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షులు చౌడవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సుప్రభాతం,తైలాభ్యంగనం,క్షీరాభిషేకం, ఫల పంచామృతాభిషేకం చేసిన అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. సామూహిక కుంకుమ పూజల్లో ప్రధాన అర్చకులు నందనాచార్యులతో అమ్మవారికి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ హాజరైనారు. అనంతరం ఆర్యవైశ్యుల సంఘం మండల అధ్యక్షుడు చౌడవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీగా తరలి వచ్చిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల సంఘం మండల కార్యదర్శి బొల్లం సోమేశ్వరరావు, కోశాధికారి మాశెట్టి ఉపేందర్, ఉపాధ్యక్షులు ఇమ్మడి నాగేశ్వరరావు, బొల్లం సోమయ్య, జిల్లా నాయకులు సిహెచ్ విక్రమ్ సిహెచ్ సంతోష్, పట్టణ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, గౌరవ అధ్యక్షులు గుద్దేటి సోమ నరసయ్య, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు మోహన్ రావు, ఇమ్మడి శంకర్ రావు, వంగపల్లి నారాయణ, సీతారాములు, మంచాల వేణు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతిని నడిపిన యోధుడు నేతాజీ

### నేతాజీకి ఎంపీ నామ శ్రద్ధాంజలి



**ఖమ్మం, జనవరి 23 (యదార్థవాది)** స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ జాతిని ఉగ్రూతలూగించి ముందుకు నడిపించిన గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా ఎంపీ నామ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ మేరకు ఎంపీ నామ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.నామ మాట్లాడుతూ,సుభాష్ చంద్రబోస్ దేశభక్తిని, క్రమశిక్షణను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని,ముందుకు సాగాలని అన్నారు.క్రమశిక్షణ, దేశభక్తి మెండుగా ఉన్న గొప్ప పోరాట యోధుడు నేతాజీ అన్నారు. ఆయన ప్రసంగాలకు లక్షలాది మంది ప్రేరణ పొంది, స్వాతంత్ర్య సంగ్రామంలో ముందుకు నడిచారని అన్నారు. స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో ప్రజలను ప్రేరేపించిన అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ అగ్రగణ్యుడని అన్నారు. అలుపెరుగని, ఓటమి లేని పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని నామ ఘనంగా నివాళులర్పించారు. ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీస్ నుంచి వైదొలగి స్వాతంత్ర్య సంగ్రామం వైపు అడుగులు వేశారని, తండ్రి నుంచి వచ్చిన జాతీయ వాదం బోసును స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన పాత్ర వహించేలా చేసిందన్నారు. బ్రిటీష్ దాస్య శృంఖలాల నుంచి ప్రజల విముక్తి కోసం నేతాజీ చేసిన పోరాటం అజరామమని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయ వాదం సుభాష్ రక్తంలో జీర్ణించుకు పోయి బ్రిటీష్ నిరంకు శత్వానికి వెరవకుండా ఎదురు నిలిచి, ఆద్యాంతం పోరాడారని అన్నారు. సుదీర్ఘకాలం స్వాతంత్ర్య పోటాటం నడిపిన ఈ మహనీయుడి దేశ భక్తి అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన దేశానికి అందించిన నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ఆయన జన్మదినాన్ని, పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్న సందర్భంగా ఆ మహనీయుడుకి ఇవే ఘన నివాళులు అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి, స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర వహించిన నేతాజీ మరణం లేని నాయ కుడన్నారు. కోట్లాది మంది భారతీయుల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేశారని నామ కొనియాడారు.

## నేటికీ నీటి కోసం తిప్పలు

### వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి



**షాద్ నగర్, జనవరి 23 (యదార్థవాది)** మానవునికి ప్రాణా ధారమైనది నీరు అని నిత్యజీవితంలో నీటి ఉపయోగం అత్యంత ప్రధానమైనదని అందుకే నీటి విలువ తెలిసి గిరిజనులకు తన వంతు సహకారంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశానని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల పరిధిలోని దేవుని గుడి గ్రామ పంచాయితీలో సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామస్థుల సమక్షంలో ప్రారంభించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాణిఆరోగ్యంగా జీవించుటకు ప్రతిరోజు నీరు అవసరమవుతుందని నీటి ప్రాధాన్యతను వివరించారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామస్థులు మంచినీటి సమస్య తన దృష్టికి తీసుకరావడం జరిగిందనీ త్రాగునీటి సమస్య పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తానని మాట ఇచ్చి అప్పటికప్పుడు శంకుస్థాపన ఏర్పాట్లు చేసి, నెలరోజుల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తండా వాసులు ఉపయోగించుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చెర్మెన్ ఎల్లమోని యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్ రాజ్ గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షులు రూపలా నాయక్, బిసి సెల్ అధ్యక్షులు జకరం శేఖర్, కేశంపేట్ మండల యువజన అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, కొందుర్గు అధ్యక్షులు కృష్ణారెడ్డి, కొత్తూర్ అధ్యక్షులు నర్సింహ, కేశంపేట్ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎల్లగమోని గిరి యాదవ్, ఎల్లారెడ్డి,పిర్యా నాయక్, కిషన్ పోమాలపల్లి డిప్యూటి సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు.. మాస్టర్స్ క్రీడాకారుల ఎంపిక



**కొత్తగూడెం, జనవరి 23 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన 9వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో కొత్తగూడెం క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభకనబర్చి పథకాలు సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన క్రీడాకారుడు సిహెచ్.నాగయ్య 800, 400, 200 మీటర్ల పరుగు పందెంలో మూడు స్వర్ణాలు, 4 ఇంటూ 100 రిలే బీఅరుగుపందెంలో రజత పథకం సాధించాడు. బి.కృష్ణయ్య అనే క్రీడాకారుడు ఐదు కిలోమీటర్ల నడకపోటీల్లో రజితం, పి.మోహన్ అనే మరో క్రీడాకారుడు 5 కిలోమీటర్ల, 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పథకం సాధించాడు. ముగ్గురు క్రీడాకారులు ఫిబ్రవరి 15 నుంచి హర్యానా రాష్ట్రంలోని చెండిగడ్డలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అత్యుత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషాతోపాటు తోటి యువ, సీనియర్ క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు వారికి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలోనూ పథకాలు సాధించి కొత్తగూడెం క్రీడా ఖ్యాతిని, ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. వృద్యాప్యంలోనూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న సీనియర్ క్రీడాకారులు నేటితరం యూవతకు ఆదర్శమని వారు పేర్కొన్నారు.

## ప్రజా వినతులు.. సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, జనవరి 23 (యదార్థవాది)** సోమవారం జిల్లా లో నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. కేసముద్రం మండలం అర్పణపల్లికి చెందిన జాటోత్ నిహాల్ పోలియో వల్ల కుడి కాలు పని చేయడం లేదని ఉన్న ఆస్తిని అంతా నా కాలు బాగుకే ఖర్చు చేశానని నాకు జీవిత కాలపు సదరం సర్టిఫికెట్ వికలాంగుల ఫించను అందజేయాలని కోరారు. కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండా గ్రామానికి చెందిన సర్పంచ్ జి.వెంకన్న గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన ప్రతిసారి కూలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించు కోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. చిన్న పిల్లలు ప్రహరీ గోడ లేకపోతే ఇబ్బందులకు,ప్రమాదాలకు గురి అవుతారని ప్రహరీ గోడ నిర్మించుటకు పర్మిషన్ ఇచ్చి తగు న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండలం కంభాలపల్లి గ్రామానికి చెందిన ఎ.నాగయ్య ఖాతా నెం.138 లో తనకు ఉన్న 2.2 ఎకరాల భూమికి రైతు బంధు ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన జున్ను పర్వతాలు సర్వే నెం.75 తను కొనుగోలు చేసిన 20 గుంటల భూమికిపట్టా పుస్తకముఇప్పించగలరనికోరారు. నిర్వహించిన ప్రజావాణిలో (98) దరఖాస్తులు వచ్చాయి. అధికారులు వెల్లడించారు.

## వివేకానంద కాలేజీలో.. నేతాజీ జయంతి వేడుకలు



**షాద్ నగర్, జనవరి 23 (యదార్థవాది)** గొప్ప స్వాతంత్ర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అనీ బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో బిజెపి షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రపుట్టల్లో కీర్తి కిరీటాల్లా నిలిపోయిన కొంతమంది నేతల్లో నేతాజీ ప్రముఖుడని చెప్పారు.దాస్య శృంఖాలాల్లో భగ్గుమన్న భారతీయులకు అభయ హస్తం అందించి, నూతనోత్తేజాన్ని నింపారు. జాతీయోధ్యమం వైపు ప్రజలను ఆకార్షితులను చేసి బ్రిటిష్ వారికి సింహ స్వప్నమై సుధీర్ఘ స్వతంత్ర పోరాటం లో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. అలాగే ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసవాదంతోనే స్వరాజ్యం సిద్దిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే నేతాజీ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లెయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వ్యక్తి అని అన్నారు.విద్యార్థులు ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్, లెక్చరర్స్ వరకుమార్ శైలజ, గోవిందమ్మ శేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజమ్మకు ధనసరి సూర్య శ్రద్ధాంజలి



**పినపాక, జనవరి 23 (యదార్థవాది)** పినపాక మండలంలోని తోగ్గుడెం గ్రామానికి చెందిన ఓర్సు రాజమ్మ(65) గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్య సోమవారం వారి నివాసానికి వెళ్ళి, వారి భౌతికాయానికి పూల మాలవేసి నివాలళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక నాయకులు పినపాక మండల మహిళ అధ్యక్షురాలు పాయం సమ్మక్క పూనం వెంకటేష్ పొనుగోటి చందర్ రావు సూర్య అన్న ప్రచారకర్త చందా వరప్రసాద్ పడిగా సాయికుమార్ తోట శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.